## క్లుప్తంగా

### గౌడ సంఘ అధ్యక్షుడిగా రమాశంకర్ నియామకం



మట్టా రమా శంకర్‌ను సత్కరిస్తున్న మంత్రి, రాష్ట్ర గౌడ సంఘ చైర్మన్ జోగి రమేష్

పెదవేగి : దెందులూరు నియోజకవర్గ గౌడ సంఘ అధ్యక్షుడిగా మట్టా రమా శంకర్‌ను మంత్రి, రాష్ట్ర గౌడ సంఘ చైర్మన్ జోగి రమేష్ శనివారం ప్రకటించారు. త్వరలో దెందులూరు నియోజకవర్గంలో ఏపీ రాష్ట్ర గౌడ సంఘ చైర్మన్ జోగి రమేష్, మేకా శేషుబాబు, ఎంపీ మార్గాని భరత్, కొనకళ్ళ నారాయణ, కొనకళ్ళ జగన్నాథ రావు (బొల్లయ్య), ఉప్పాల హారిక రాము, మన గౌడ సంఘ స్టేట్ కమిటీ సభ్యులతో కలిసి 10,000 వేల మందితో నియోజకవర్గ గౌడ కమిటీ సమావేశం నిర్వహిస్తామని రమా శంకర్ తెలియజేశారు. మట్టా రమా శంకర్‌ను స్థానిక ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, దెందులూరు యోజకవర్గ గౌడ కుటుంబ సభ్యులు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు రమాశంకర్‌ను దుశ్శాలువాతో సత్కరించారు.

### మధ్యాహ్న భోజనం పరిశీలన

కుక్కునూరు: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని శనివారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ గంజిమాల దేవి పరిశీలించారు. మండలంలోని కుక్కునూరు , చిరవెల్లి జిల్లా పరిషత్ హైస్కూల్, కుక్కునూరు కస్తూర్బా, గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల, మాధవరం రేషన్ షాపు, గొపరాజుగూడెం అంగన్‌వాడీ సెంటర్‌లను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. భోజన పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని సూచించారు. ఆమె వెంట రెవెన్యూ, ఐసీడీఎస్ అధికారులు, ఎంఈఓ ఉన్నారు.

### రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం రూరల్: మండలంలోని వేగవరం శివారులో సంభవించిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. వివరాల ప్రకారం కొయ్యలగూడెం మండలం నరసన్నపాలెం నుంచి అశ్వారావుపేట వెళుతున్న పాలవ్యాన్ వేగవరం వద్దకు వచ్చేసరికి అకస్మాత్తుగా రోడ్డుమీదకు వచ్చిన వ్యక్తిని తప్పించబోయి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొంది. ఈ ప్రమాదంలో వ్యాన్‌లో ప్రయాణిస్తున్న బొట్టా ఉదయ్‌కిరణ్, దుర్రమోతి సతీష్‌కుమార్, బైసే అజయ్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రులను జంగారెడ్డిగూడెం ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆర్ మల్లికార్జునరెడ్డి తెలిపారు.

### సాగుభూములను సబ్ డివిజన్ చేయాలి

టి.నరసాపురం: అల్లంచర్ల రాజుపాలెంలో శనివారం రైతులు ఆందోళన నిర్వహించారు. ప్రభుత్వం పంపిణీ చేసిన సాగు భూములకు సబ్ డివిజన్ చేసి ఆన్‌లైన్ చేయాలని రైతులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం 2005లో భూపంపిణీ చేసిందని తెలిపారు. కొన్నేళ్లుగా సాగు చేస్తున్నప్పటికీ ఆన్‌లైన్ లేక ప్రభుత్వం నుంచి అందే రైతు భరోసా వంటి రాయితీలు పొందలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ములకయ్య, దుర్గారావు, శారద, రాంబాబు, సత్తిబాబు పాల్గొన్నారు.

### ఆటోమొబైల్ షాపు యజమానికి బురిడీ

జంగారెడ్డిగూడెం: ఆటోమొబైల్ షాపు యజమానిని ఓ వ్యక్తి బురిడీ కొట్టించి రూ.99 వేలు కాజేశాడు. ఈ ఘటన శనివారం జంగారెడ్డిగూడెంలో జరిగింది. దీనిపై ఎస్సై ఆర్ మల్లికార్జునరెడ్డి కేసు నమోదు చేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం వంకదారి రామకృష్ణకు పట్టణంలో ఆటోమొబైల్ షాపు ఉంది. షాపునకు ఒక వ్యక్తి వచ్చి సామాను కొనుగోలు చేశాడు. అనంతరం ఒక ఫోన్ నంబర్‌కు చెప్పి దానికి రూ.1 ఫోన్‌పే చేయాలని రామకృష్ణను అడగ్గా, ఆయన ఫోన్‌పే చేశాడు. అనంతరం ఒక నంబర్‌కు కాల్ చేసుకోవాలని అడుగగా రామకృష్ణ ఇవ్వడంతో అతని సెల్ నుంచి రూ.99 వేలు కాజేశాడు. దీనిపై వంకదారి రామకృష్ణ ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



# గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

- జగనన్న ఆరోగ్య సురక్ష పథకం మరో అధ్యాయం
- కవ్వగుంటలో వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి



పెదవేగి: వృద్ధులను ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి



దెందులూరు: జోగన్నపాలెంలో మందుల కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

పెదవేగి : జగనన్న ఆరోగ్య సురక్ష మరో అధ్యాయమని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదవేగి మండలం కవ్వగుంటలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సందర్శించిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి అక్కడి డాక్టర్లతో, రోగులతో మాట్లాడారు. ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం లేకుండా చూడాలని సంబంధిత వలంటీర్లు, ఏఎన్ఎంలకు సూచించారు. అనంతరం గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు జగనన్న ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచనలతో జగనన్న సురక్ష పథకం అమలు చేస్తున్నట్టు తెలిపారు. వివిధ సమస్యలతో వైద్యుల వద్దకు వచ్చిన వారిని ఎమ్మెల్యే దగ్గరుండి వైద్యసేవలను పర్యవేక్షించారు. ఐసీడీఎస్ బృందం ఏర్పాటుచేసిన స్టాల్స్‌లోని పౌష్టికాహార పదార్థాలను ఎమ్మెల్యే రుచిచూసి తయారీదారులను అభినందించారు. కవ్వగుంటలో నూతనంగా నిర్మించనున్న అంగన్‌వాడీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. పానుగంటి నరేష్ ఆయన తండ్రి పానుగంటి రాఘవరావు, తాత పానుగంటి గోపాలరావు పేరున భవన నిర్మాణానికి స్థలాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా నరేష్‌ను ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి అభినందించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ప్రత్యేక అధికారి సత్యనారాయణ, ఎంపీపీ తాతా రమ్య, సర్పంచ్ మద్దాల వాణి, గొడుగు కిరణ్, మాజీ సర్పంచ్‌లు మద్దాల నాగయ్య, పామర్తి వీరయ్య, నిమ్మల సుబ్బారావు, కనుమూరి రెడ్డియ్య, మల్లవెల్లి సామ్యూయేల్, తహసీల్దార్ ఎన్ నాగరాజు, ఎంపీడీఓ జి రాజ్‌మనోజ్, ఎంఈఓ2 అరుణ్‌కుమార్, ఇతర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**అందరికీ ఆరోగ్యం.. ప్రభుత్వ విధానం**

దెందులూరు: అందరికీ సంపూర్ణ ఆరోగ్యం వైఎస్సార్ సీపీ ప్రభుత్వ విధానమని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. శనివారం జోగన్నపాలెంలో జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, సొసైటీ చైర్మన్ పాకలపాటి శ్రీనివాసరావు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నిట్టా గాంధీ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. జోగన్నపాలెం, ఇతర శివారు ప్రాంతాల నుంచి 272 మందికి వివిధ విభాగాల్లో వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. పార్టీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, తహసీల్దార్ నాంచారయ్య, ఎంపీడీఓ ఏబీపీవీ లక్ష్మి, వైద్య బృందం ఉన్నారు.

**పేదలకు వరం జగనన్న సురక్ష పథకం**

పెదపాడు: వైద్యం చేయించుకోలేని పేదలకు జగనన్న సురక్ష పథకం వరం లాంటిదని జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. పెదపాడు మండలంలోని వట్లూరులో శనివారం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష వైద్య శిబిరాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ ప్రారంభించి, ఐసీడీఎస్ వర్కర్లు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. డాక్టర్లతో మాట్లాడి ఆరోగ్య సురక్ష పథకంలో అందిస్తున్న సేవలపై ఆమె ఆరా తీసారు. ఎంపీపీ బత్తుల రత్నకుమారి, సర్పంచ్ గుజ్జుల రత్నకుమారి, జిల్లా కార్యదర్శి ఆళ్ల సతీష్ చౌదరి, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, గుజ్జుల నవీన్, ఎంపీడీవో ఎస్ నిర్మలజ్యోతి, ఎంపీటీసీలు స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

**కొల్లేరులో విశేష స్పందన**

భీమడోలు: కొల్లేరు గ్రామం చెట్టున్నపాడులో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.ఈ శిబిరం ప్రారంభోత్సవ సమావేశానికి సర్పంచ్ జల్లూరి వెంకట నరసమ్మ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీపీ కనమాల రామయ్య, ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి పాల్గొని జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు. అనంతరం వివిధ విభాగాల్లో ఏర్పాటు చేసిన గైనిక్, పిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు, గుండె ఆరోగ్య పరిస్థితి పరీక్షలు, జనరల్ మెడిసిన్ వైద్యులు వచ్చిన వారికి వివిధ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందించారు. శిబిరానికి 400 మందికి పైగా వచ్చి పరీక్షలు చేయించుకుని వైద్య సాయాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కల్యాణి, అపర్ణలు, ఎంపీటీసీ ఒనమాల సుజాత, గ్రామకార్యదర్శి వెంకట్రావు, సచివాలయ ఉద్యోగులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

**వైద్య శిబిరాలు పేదలకు ఎంతో ఉపయోగం**

ఉంగుటూరు: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని తహసీల్దారు వెంకటరమణ అన్నారు. శనివారం గొల్లగూడెంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు పాల్గొని పర్యవేక్షించారు.సర్పంచి కరపా శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఈవోపీఆర్డీ షంషుద్దీన్, ఎంఈవో కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈశిబిరంలో డా. వర్మ, డాక్టర్ వణరెడ్డి, డా. ఆల్‌బెర్ట్,, డా.భవ్య సేవలు అందించారు. వైసీపీ నాయకులు సొసైటీ డైరెక్టరు దాసరి సత్యనారాయణ, నాగు పాల్గొన్నారు.



పెదపాడు: వట్లూరులో జగనన్న సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ



భీమడోలు: చెట్టున్నపాడు వైద్య శిబిరంలో మాట్లాడుతున్న ఎంపీపీ కనమాల రామయ్య, సర్పంచ్ జల్లూరి వెంకట నరసమ్మ



ఉంగుటూరు: గొల్లగూడెంలో వైద్య శిబిరానికి హాజరైన జనం

# వైఎస్సార్ సీపీ ఘన విజయమే లక్ష్యంగా కృషి చేయాలి

- సీఎం జగనన్న ఆదర్శపాలనపై విస్తృత ప్రచారం చేయాలి
- పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే వాసుబాబు దిశానిర్దేశం



ఉంగుటూరు: పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు



గణపవరం: సమావేశంలో పాల్గొన్న గణపవరం, నిడమర్రు మండలాల వైఎస్సార్ సీపీ నాయకులు



గణపవరం: ప్రభుత్వ పథకాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తున్న సత్యకుమార్

ఉంగుటూరు: కుల, మత, పార్టీ, వర్గ, ప్రాంత బేధాలు చూడకుండా సంక్షేమ పథకాలను అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆదర్శవంతమైన పాలన సాగిస్తున్న వైఎస్ జగన్‌కే ఓటు వేయాలన్న విషయం ప్రజలకు చాటి చెప్పాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త, నాయకుడిపై ఉందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు స్పష్టం చేశారు. శనివారం ఉంగుటూరు డా.పాతూరి శివనారాయణ కల్యాణ మండపంలో వైఎస్సార్ సీపీ మండలస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ అర్హత ఉండి సాంకేతిక కారణాల వల్ల పథకాలు పొందలేని వారిని గుర్తించి వారికి లబ్ధి చేకూరేలా కృషి చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం వాగ్దానాలను విస్మరించి, మోసపూరితంగా వ్యవహరించిన విషయం ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ప్రజల సంక్షేమమే పరమావధిగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేస్తోందని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత, మండల గ్రామ, వార్డు స్థాయి పార్టీ కార్యకర్తలు, నాయకులపై ఉందని అన్నారు. జగన్‌కే ఎందుకు ఓటు వేయాలనే అంశంపై పవర్ ప్రజెంటేషన్ ద్వారా కార్యకర్తలకు తెలియజేశారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మరడ మంగరావు అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, సచివాలయాల మండల కన్వీనర్ పెనుగొండ బాలకృష్ణ, పంచాయతీ రాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, వీవర్స్ జిల్లా అధ్యక్షుడు దొంతంశెట్టి సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యురాలు మంద జయలక్ష్మి, ఉంగుటూరు గ్రామ నాయకులు కోరాడ శివ, రంగువేంకటేశ్వరరావు పాల్గొన్నారు.

**పార్టీ శ్రేణులు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి**

గణపవరం: వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ పథకాల లబ్ధిదారులందరి ఉమ్మడి లక్ష్యం వైఎస్ జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయడమేనని ఈ దిశగా ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శనివారం గణపవరం కేవీపీ ఫంక్షన్ హాలులో గణపవరం, నిడమర్రు మండలాల పార్టీ ప్రముఖులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, ముఖ్యనేతల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వాసుబాబు మాట్లాడుతూ పచ్చమీడియా దుష్ప్రచారాన్ని ఎవ్వరూ నమ్మడంలేదని, వచ్చే ఎన్నికలలో మన ఇంటింటి ప్రచారమే విజయానికి దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనే ఎందుకు సీఎం కావాలి కార్యక్రమ నిర్వహణపై పలు సూచనలు ఇచ్చారు. అక్టోబర్ 11 నుంచి నవంబర్ 11 వతేదీ వరకూ సచివాలయాలు, గ్రామాల పరిధిలో నిర్వహించాల్సిన కార్యక్రమాలను వివరించారు. నిడమర్రు మండల వైఎస్సార్ సీపీ కార్యదర్శి సంకు సత్యకుమార్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు అంశాలు వివరించారు. ఆయాగ్రామాలలో పార్టీ పతాకావిష్కరణ, సహపంక్తి భోజనాలు, పల్లె నిద్ర తదితర కార్యక్రమాల నిర్వహణ విధానాన్ని వివరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర సూర్యబలిజ కార్పొరేషన్ చైర్మన్ శెట్టి అనంతలక్ష్మి, ఎంపీపీలు అర్ధవరం రాము, ధనుకొండ ఆదిలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు దేవారపు సోమలక్ష్మి, కోడే కాశి, మండల సచివాలయ కార్యదర్శులు మద్దాల రామకృష్ణ, నౌడు అచ్యుతరామారావు, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దండు రాము, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి నడింపల్లి సోమరాజు, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు మారిశెట్టి అబ్బులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ ముఖ్యులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ పాలనలో గ్రామ స్వరాజ్యం సాకారం

- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి
- ఎంఆర్‌సీ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం



వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

పెదవేగి : గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సాకారమవుతోందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి పేర్కొన్నారు. శనివారం రాత్రి లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని ఎంఆర్‌సీ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయా కుటుంబాలకు చేకూర్చిన లబ్ధిని వివరించారు. ప్రతి ఒక్కరినీ అప్యాయంగా పలకరిస్తూ సమస్యలు తెలుసుకుంటూ ముందుకి సాగారు. పేదలందరికీ మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే ప్రజావసరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అబ్బయ్యచౌదరి మహిళలతో మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులను, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. నిరుద్యోగులకు ఉద్యోగ మేళాల ద్వారా జీవనోపాధి కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నాడు–నేడు ద్వారా పాఠశాలలు, ఆసుపత్రులు అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. వచ్చే ఎన్నికల్లో తిరిగి వైఎస్సార్ సీపీకే పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలోని దళితవాడలో ఇంటి స్థలాలు లేని 10 మందికి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్ బాబు, ఎంపీపీ తాతా రమ్య, వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు జానంపేట బాబు, సచివాలయాల మండల కన్వీనర్ కేశన సతీష్, మాజీ ఏఎంసీ చైర్మన్ మేక లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యుడు మేక గంగాధరరావు, స్థానిక నాయకులు మాదాల సుబ్బారావు, పాకలపాటి ఫిలిప్, కామిరెడ్డి నాని, వేమూరి జితేంద్ర, మాజీ ఎంపీటీసీ చోడిశెట్టి ప్రభావతి, వెంకన్న, తాతా సత్యనారాయణ, మద్దాల శ్యామ్, రాజేష్, చిట్టిబొమ్మ జగదీష్, మట్టా సత్యనారాయణ, యలమర్తి రామకృష్ణ, సొంగా గోపాలకృష్ణ, రంగారావు, తహసీల్దార్ ఎన్ నాగరాజు, ఎంపీడీఓ జి రాజ్‌మనోజ్, స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

### ఆరోగ్యంపై దృష్టి సారించాలి

పెదవేగి: ఆరోగ్యమే మహాభాగ్యమని, అందరూ ఆరోగ్యంపై దృష్టి సారించాలని లయన్స్ క్లబ్ సభ్యులు అన్నారు. దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం జానంపేట మరియపురం క్యాంపస్‌లో లయన్స్ ఇంటర్నేషనల్, ఏలూరు విజన్ లయన్స్ క్లబ్, డిస్ట్రిక్ట్ సర్వీస్ కోఆర్డినేటర్ చుక్కా అవినాష్ రాజు ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఏలూరు విజన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య నిపుణులు శిబిరానికి వచ్చిన వారికి అన్ని రకాల వైద్య పరీక్షలు చేశారు.అవసరమైన వారికి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కామినేని హాస్పిటల్ సుగర్ వ్యాధి నిపుణుడు కొడాలి రామ్ ప్రణీస్, బుర్ర మురళీకృష్ణ, హాస్పిటల్ గైనకాలజీ నిపుణులు అనూష, గుడ్ సామ్ రిటన్ హాస్పిటల్ జనరల్ వ్యాధి నిపుణులు చంద్ర, సూర్య హాస్పిటల్ డాక్టర్ జి సాహితీ, గుడ్ సామిరెడ్డి హాస్పిటల్ ఆర్థోపెడిక్ నిపుణులు అక్బర్ బాషా, సూర్య హాస్పిటల్ డాక్టర్ ఆలీ, డాక్టర్ జీఎస్ ప్రకాష్, ఫిజీషియన్ క్రాంతి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. ఈకార్యక్రమంలో ఫాదర్ మథ్యూస్ కొల్లి తదితరులు పాల్గొన్నారు.

**• నేడు వైద్య శిబిరం**

ఏలూరు (ఆర్ఆర్‌పేట): లైన్స్‌క్లబ్ ఆఫ్ ఏలూరు గోసంరక్షణ ఆధ్వర్యంలో ఆదివారం వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు అధ్యక్షుడు నల్లా కాశీ విశ్వేశ్వరరావు తెలిపారు.

### డిజిటల్ ఇండియాపై లేఖ రచన పోటీలు

గణపవరం: భారత ప్రభుత్వ తపాలాశాఖ, గణపవరం ప్రభుత్వ డిగ్రీ కాలేజి తెలుగు విభాగం ఆధ్వర్యంలో డిజిటల్ ఇండియా ఫర్ న్యూ ఇండియా అనే అంశంపై జాతీయ లేఖ రచన పోటీలను నిర్వహించారు. సుమారు 60 మంది విద్యార్థులు ఈపోటీల్లో పాల్గొన్నారు. ఉత్తరంపై లేఖ రచన పూర్తిచేసి వాటిని తాడేపల్లిగూడెం ఎస్‌పీఓస్‌కి పోస్ట్ చేశారు. గెలుపొందిన విద్యార్థులకు సర్కిల్ స్థాయి, జాతీయ స్థాయి బహుమతులు అందజేస్తారని గణపవరం పోస్ట్ మాస్టర్ శివకుమార్ తెలిపారు. సర్కిల్ స్థాయిలో మొదటి బహుమతి రూ.25వేలు, రెండో బహుమతి రూ.10వేలు, మూడో బహుమతి రూ.5వేలు, జాతీయస్థాయిలో మొదటి బహుమతి రూ.50 వేలు, రెండో బహుమతి రూ. 25 వేలు, మూడో బహుమతి రూ.10 వేలు ఇస్తారన్నారు. పోటీలో పాల్గొన్న విద్యార్థులను ప్రిన్సిపల్ నిర్మలకుమారి, తెలుగు విభాగం అధ్యాపకుడు జి.వెంకటరమణ అభినందించారు.

### రైతుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

కామవరపుకోట: రైతుల అభ్యున్నతి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీటీసీ, జిల్లా విజిలెన్స్ కమిటీ డైరెక్టర్ కడిమి రమేష్ అన్నారు. జలకళ పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న మోటార్లను, 30 మంది రైతులకు ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జెడ్పీటీసీ రమేష్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ రమేష్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆర్థిక స్తోమత లేని సన్న, చిన్న కారు రైతులకు జలకళ పథకం ద్వారా ఏ విధమైన ఖర్చు లేకుండా ఉచితంగా బోర్లు వేసి రైతులకు అండగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.శ్రీదేవి, వైస్ ఎంపీపీ కనికెళ్ల రత్నకుమారి, జీలకర్రగూడెం సొసైటీ చైర్మన్ పెద్దబ్బాయి, వీరిశెట్టిగూడెం సర్పంచ్ దేవరపల్లి రామ్మోహన్‌రావు, ఎంపీటీసీ పోలిమెట్ల ప్రశాంత్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

### 10న మినీ జాబ్ మేళా

జంగారెడ్డిగూడెం: డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్‌మెంట్ అండ్ ట్రెనింగ్ – స్కిల్ ఏపీ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఈ నెల 10వ తేదీన బుట్టాయగూడెంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మినీ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ పి.భవానీ ప్రసాద్ తెలిపారు. జంగారెడ్డిగూడెం పట్టణ పరిధిలోని 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ చదువుతున్న నిరుద్యోగులు ఈ జాబ్‌మేళాలో పాల్గొనవచ్చన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (సీడాప్), జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ జాబ్‌మేళాలో అపోలో ఫార్మసీ, టీం లిస్, జేగ్రూప్ ఆఫ్ కంపెనీస్ ప్రతినిధులు పాల్గొంటారని, నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### ఆదివాసీ మహాసభ

జంగారెడ్డిగూడెం: ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, గిరిజన వీరుడు పోలవరం మండలం కొరుటూరు గ్రామానికి చెందిన కోరుకొండ సుబ్బారెడ్డి 165వ వర్ధంతి అక్టోబర్ 7వ తేదీన ఏటా పోలవరం నిర్వాసితుల హక్కుల పోరాట దినంగా పాటించాలని ఆదివాసి మహాసభ ఏలూరు జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు శనివారం పత్రికా సమావేశం నిర్వహించారు. లీగల్ అడ్వైజర్ అయి నారపు సూర్యనారాయణ కారుకొండ సుబ్బారెడ్డి జీవిత చరిత్రను వివరిస్తూ బుట్టాయిగూడెం, యర్నగూడెం, పోలవరం ప్రాంతాలలో బ్రిటీష్ వారి నిరంకుశ పరిపాలన ఎదిరించి ఉరి తీయబడ్డారని వివరించారు. ఆదివాసి మహాసభ ఏలూరు జిల్లా అధ్యక్షులు మిడియం వెంకటస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి మిడియం వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మూలం రాంబాబు, ఆర్ జాకబ్, తదితర సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

### డ్రైవర్ కుటుంబానికి చేయూత

ఏలూరు రూరల్: అనారోగ్యంతో మృతి చెందిన ప్రభుత్వ అంబులెన్స్ డ్రైవర్ కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాహనాల డ్రైవర్ల సంఘం చేయూత ఇచ్చింది. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్స్ డ్రైవర్ గుళ్లపూడి కామరాజు ఆగస్టు 26న మృతి చెందాడు. కామరాజుకు భార్య, ఇద్దరు ఆడపిల్లలు, ఒక మగపిల్లాడు ఉన్నారు. డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు దత్తి వేణుగోపాలస్వామి, అసోసియేట్ అధ్యక్షుడు ఆళ్ల తాతారావు, ప్రధాన కార్యదర్శి కేఎస్‌వీ జమలయ్య, ఉపాధ్యక్షుడు జి.ఈశ్వరరావు, నగరపాలక సూపర్‌వైజర్ జాన్‌తో కలిసి సూపరింటెండెంట్ శశిధర్ చేతుల మీదుగా కామరాజు కుమారుడికి రూ.10 వేలు అందజేశారు. కామరాజు కుటుంబీకులకు ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.